# మైనపు ముద్ద

— కుమారి ఎ.వి.శేషారత్నం

రైలు వెళ్ళిపోయింది –
అంతవరకూ సందడిగా ఉన్న ప్లాట్‌ఫారం చిన్నబోయింది.

అది ఊరికి చాల దూరంలో ఉన్న స్టేషన్. రైలాగిన కాసేపే ప్రయాణీకుల గోలతో కళకళ్ళాడుతుంది. చిన్నస్టేషనే అయినా వాటరింగ్ స్టేషన్ కావడాన రైలు అక్కడ ఆగక తప్పదు.

పిచ్చిది ఏడుస్తూ ప్లాట్‌ఫాంమీద కూలబడింది. ఆ స్టేషన్లో రైలాగినప్పుడల్లా అది కడుపు, నోరు చూపిస్తూ వెకిలిచేష్టలు చేస్తూ దాని ఆకలిని వెల్లడిస్తూనేవుంది.

దాదాపు రెండ్రోజులుగా నాలుగైదు రైళ్ళు ఆగినా దాని ఆకలి తీరలేదు. ఏ ప్రయాణీకుడి మనసూ కరగలేదు. దాని బొచ్చెలో చిన్న రొట్టెముక్కకూడ పడలేదు.

రైలు వెళ్ళిపోయినప్పుడల్లా కాళ్ళు నేలకు తాటించి కొట్టుకుంటూ ఏడుస్తుంది. 'ఆకలి' తీరలేదనడానికి అదొక నిదర్శనం.

చింపిరిజుట్టు శరీరాన్ని కప్పలేని చింకి మురికిగుడ్డలు, వెర్రిచూపు, ఎప్పుడు పడిందో మోకాలి చిప్పమీద ఎఱ్ఱనిపుండు, ఆకలిలాగే దాని ప్రాణాన్ని కొరుక్కుతింటున్న ఈగలు –

ఆ పిచ్చిదాన్ని చూసి రైల్లోవాళ్ళకి అసహ్యం, చీదరింపు కలిగాయి తప్ప జాలి కలగలేదు. ఫలితం ఆకలి దాన్ని వదలలేదు.

తింటున్న వస్తువుమీదకి ఆకలితట్టుకోలేక దొంగ కారుస్తూ ఎగిరెగిరి పడబోతూంటే విసుగెత్తిన ప్రయాణీకుడు సిగరెట్టు నుసి దానిమీద దులిపాడు. కెవ్వుమని పారిపోయింది పిచ్చిది.

తెలిసీ తెలియని దాని పిచ్చితనాన్ని ఆలంబన చేసుకుని ఏ ధర్మాత్ముడు పుణ్యం కట్టుకున్నాడో దాని ప్రాణానికో చిన్న ప్రాణం – పాలకోసం దాని ప్రాణాలు తోడేస్తోంది. పిచ్చిదయినా ఏ మమకారం దాన్ని కట్టి పడేసిందో – మోకాలు పచ్చిపుండులావున్నా–పిల్ల బరువు లాగేస్తున్నా కడుపులో పేగులు మెలిదిరిగి పోతున్నా పిల్లని మాత్రం భూదేవిలా ఓపిగ్గా గుండెలకు హత్తుకునే అడుక్కుంటోంది.


చేతిలో బీడిని ఆఖరి దమ్ములాగి విసరి పారేసి ముందు కడుగేసాడు పైడిరాజు. ఇందాకటి రైల్లో ప్రయాణం






పదవీ [illegible] కోసం ఎల్.ఐ.సి.వారి గొప్ప పథకం!

30 ఏళ్ల వయస్సు నుంచి నెలకు కేవలం రూ. 50 చెల్లించండి. జీవితాంతం సాలీనా ఆదాయం పొందండి.
60 ఏళ్ల వయస్సు నుంచి ప్రతి నెలా రూ. 920. దాంతోపాటే మీ కుటుంబానికి రూ.1,10,098*!



## జీవన ధార

### ఎల్.ఐ.సి. వారి క్రొత్త డిఫర్డ్ అన్యుయిటీ ప్లాన్

ఇదిగో, మీకోసం నమ్మశక్యం కానంత ఆదాయం అందించే పథకం! దీనితో మీకు జీవితాంతం లభిస్తుంది భద్రత. సంపాదిస్తున్న రోజుల్లో కాస్త-కాస్త చెల్లిస్తూ వచ్చారంటే గొప్ప ఆదాయం పొందే అవకాశం. ఒకేసారి 12 నెలవారీ చెక్కు–పదవీ విరమణ తర్వాత మీ జీవితాంతం. దీనితోబాటే మీ కుటుంబానికి గొప్ప బోనసుతో సహా గ్రాస్ ఇన్స్యూరెన్స్ వ్యాల్యూ ఎలిమెంట్ (జి.ఐ.వి.ఇ.).

అన్యుయిటీ పొందడం మొదలవడానికి ముందే మృత్యువు కనుక సంభవిస్తే, మీరు చెల్లించిన ప్రీమియము మొత్తాలు వాపసు చెల్లించబడుతాయి (మూడు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం పాటు చెల్లించి వుంటే–వడ్డీతో సహా).

20 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలవారెవరైనా ఎల్.ఐ.సి. వారి జీవన ధార పథకంలో చేరవచ్చు. ఈ ఆకర్షణీయమైన పథకం గురించి మరిన్ని వివరాలు పొందాలంటే మీ స్థానిక ఎల్.ఐ.సి. డివిజనల్ ఆఫీసును సంప్రదించండి.

రూ. 1,200 సాలీనా పదవీ విరమణ ఆదాయం పొందడానికి పథకం

| ప్రారంభించిన వయస్సు (ఏళ్లు) | డిఫర్‌మెంట్ అవధి (ఏళ్లు) | సాలీనా ప్రీమియం (రూ.) | జి.ఐ.వి.ఇ. (రూ.) |
|---|---|---|---|
| 25 | 30 | 65.20 | 11,964 |
| 25 | 35 | 38.90 | 11,958 |
| 30 | 25 | 110.70 | 11,964 |
| 30 | 30 | 65.20 | 11,958 |
| 35 | 20 | 183.80 | 11,964 |
| 35 | 25 | 110.80 | 11,958 |
| 40 | 15 | 355.90 | 11,964 |
| 40 | 20 | 193.70 | 11,958 |
| 45 | 10 | 724.40 | 11,964 |
| 45 | 15 | 355.80 | 11,958 |

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
బీమా చేయండి...భద్రత పొందండి

* దీనితోపాటు బోనసు కూడా

daCunha/LIC/230/87 TEL

చేస్తున్న వాడల్లా ఎందుకో అక్కడ దిగిపోయాడు, రైలాగిన దగ్గర్నుంచే పిచ్చిదాన్ని. దాని ఆకలిని గమనిస్తూవుంటే అతడికింకో ఆకలి వేసింది. అంతే, దిగిపోయాడు.

'ఆకలేస్తోందా? - జాలిగా - కాళ్ళు తాటిస్తూ ఏడుస్తున్న పిచ్చిదాన్నడిగాడు. అది తలపైకెత్తి ఒక వెర్రిచూపు చూసి వాడి చేతిలోని బన్ను రొట్టెను చూసి కడుపు నోరు చూపించి 'వా - వా -' అంది అలవాటుగా కాళ్ళు పట్టుకుంటూ- కాళ్ళు వెనక్కి లాక్కుని-'రొట్టెపెడతాను నాతోరా'- చుట్టూ చూసి కదిలాడు.

అది తప్పక అనుసరిస్తుందని అతడికి తెలుసు. 'రొట్టె' అన్నమాట చెవిని పడగానే పిచ్చిదాని కళ్ళు నక్షత్రాల్లా మెరిసాయి. ఛెంగున లేచింది.

పసిపిల్ల దాని చీరకొస లాగింది. అదరా బాదరాగా ఆ పిల్లను చంకనేసుకుని మోకాలుమీద చెయ్యేసుకుని కుంటుకుంటూ పైడిరాజువెంట పరిగెడుతుంటే ముసలి పోర్టర్ దాన్ని కేకలేసాడు.

"పాడు ముండా! తిండికి వేళాపాళాలేదు. బయటికిపో. నువ్వెళ్ళబాబూ ఇదిలాగే వెంటబడుతుంది. ఏమే! ఈసారి స్టేషన్‌లోపలికి వచ్చావంటే ఈ పిల్లదాన్ని లాక్కుని విసిరేస్తా -"

పిచ్చిదాని చంకలోని పిల్ల ఆకలికో, పోర్టర్ కేకలకో బెదిరి ఏడుపు లంకించుకుంది. పిచ్చిది కోపంగా పోర్టర్‌ని చూసి తర్జనితో బెదిరించి పైడిరాజువెంట మళ్ళీ పరిగెత్తింది.

ముసలిపోర్టర్ నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

"ఇదే పిచ్చిది. దీనికే తికాణాలేదంటే మళ్ళీ దీనికోపిల్లముండ. ఏందేవుడివయ్యా! ఆకలితో ఛస్తున్నా దాన్నిమాత్రం కిందపెట్టదుకదా!"

ఓ పదినిమిషాల తర్వాత పాడుపడిన రైలువేగన్ వెనుక పైడిరాజుకి దగ్గరగా పిచ్చిది. దాని చేతిలో సగం బన్నురొట్టె. మరో రొట్టెముక్కని పీక్కుంటూ అక్కడే పసిపిల్ల కేరింతలు కొడుతూ ఆడుతోంది.

పైడిరాజు మనోఫలకం మీద-నెల్లాళ్ళ క్రితం ఐదురూపాయల నోట్లు అటూ ఇటూ తిప్పుతున్న వయ్యారి సరసంగా కాలిబూట్లను లాగబోయేసరికి విలవిల్లాడిపోయాడు, నముల్తున్న కారా కిల్లీని తుపుక్కున ఉమ్మి -

'ఏం?' - అంది.

'దెబ్బ!'-

"రెండు కాళ్ళకీనా?"- అని ఏదో అనుమానంతో ముక్కు పుటాలెగరేసి- బూట్లు, చేతులకున్న గ్లవుజు పీకిపారేసి చూసి కెవ్వున అరిచింది. రూపాయల నోట్లు అతడి మొహాన విసిరేసింది.

'ఛీ నీ బ్రతుక్కిదొకటే తక్కువ పో!'


అతడి కళ్ళు ఎర్రబడ్డాయి-కాని స్థానబలం లేని అతను నిరాశగా కదిలాడు,


పైడిరాజు కసిగా తలవిదిల్చి పిచ్చిదానికేసి చూసాడు. అతను చీకట్లో చిరుగాలి అతగాడి ఆకలిని రెచ్చగొట్టింది.

పిచ్చిది ఆత్రంగా రొట్టెముక్కను పీక్కుతింటోంది. ఏదో తెలియని వ్యాధి అతని వ్రేళ్ళను తింటున్నట్టు-

బలంగా పిచ్చిదాని తలను తనవైపు తిప్పుకున్నాడు పైడిరాజు - ఎండిన రొట్టె







ముక్కను ఎంత పీకినా ఆకలి తీరని పసిపిల్ల ఏడుపు మొదలెట్టింది. అది చెవిన బడడంతోనే ఒక్క ఉదుటున అతడిని విదిలించి పారేసి పరుగునబోయి మట్టిలో పొర్లుతున్న బిడ్డను గుండెలకు హత్తుకుని ఎండిన రొమ్మునందించింది.

పీనుగాకారంలో పిశాచంలా వున్నపిల్ల కాళ్ళు చేతులు తపతప దాని మొహాన కొడుతున్నా అరమోడ్పు కళ్ళతో ఈ ప్రపంచాన్నే మర్చిపోయిన పిచ్చిదానిని ఆ భంగిమలో చూస్తుంటే పైడిరాజు మనస్సు ఎందుకో కలుక్కుమంది.

అతగాడి కళ్ళముందు లోకమంతా వెలివేసి అసహ్యించుకుంటున్నా మాతృత్వపు మమకారంతో తన ఒళ్ళంతా వేన్నీళ్ళతో ప్రతిరోజూ తుడుస్తూ, ఆర్తిగా గోరుముద్దలు తినిపిస్తున్న తల్లి కదలాడింది. పదిరోజుల క్రితమే ఆమెను భూస్థాపితం చేసి ఈ లోకంలో ఒంటరిగా మిగిలి అంతులేని ఆవేదనతో, కసితో ఊళ్ళుపట్టుకుని తిరుగుతున్నాడు.

కళ్ళెత్తి మరోసారి పిచ్చిదాన్ని చూసాడు. అయితే చిత్రంగా ఈసారి ఆ చూపులో 'కోరిక' లేదు. ఎందుకంటే?

“ప్రవహించేగుణం నీటికి, జ్వలించే గుణం మంటకి ఎలా సహజమో చలించే గుణం మనసుకి అంతే – అయితే ఓక్షణాన చిరుభావపు జ్వాల ఏ మూలనుంచి తాకినా మైనంలా కరిగి ప్రవహించే మనస్సున్నప్పుడు ఆ జీవితం నూతన తరంగాలతో నిండిన విచిత్ర ప్రవాహమై తీరుతుంది!”

పిల్లదానిచుట్టూ కోటగోడలా రెండు చేతులూ పెనవేసి శిలలా కూర్చున్న పిచ్చిదానిమీదకి జేబులోని ఒకేఒక ఐదురూపాయిలనోటును విసిరి వెనుతిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు పైడిరాజు.

మానవత్వం ఏదోఒకపాలు లేకుండా మనిషి పుట్టుకేరాదు. తేడాఅల్లా కొందరిలో పెద్దక్షరాలతోను మరికొందరిలో చిన్నక్షరాలలోను ఉంటుంది.

వెనుకగా ఆనందంతో పిచ్చిదాని కేరింతలు పైడిరాజును చాలాదూరం సాగనంపాయి.




# Ours is a land of visions.



# Only, some of us can't see it.

India. The land of diverse cultures. Rich, varied traditions. But there are 11 million people who can't see the beauty and wonder of this land. They suffer from cataract. They live in a world that grows darker day by day. And 2 million are added to this number every year.

We, at LKS, take care of over 45,000 people's eyes every year. People of all communities, people from different walks of life. During 1986 alone, we have operated upon 1600 cataract patients and have been able to make 25 villages cataract-free. But still a lot needs to be done.

And you can help...

As little as Rs. 100 from you can enable us to perform a cataract operation and clear the darkness from someone's life.

Help us, to help them.

Lok Kalyan Samiti

A voluntary, non-political, non-profit, health and family welfare organisation.

# Set your sights on the nearly blind. Give.

To
The General Secretary
Lok Kalyan Samiti,
Sucheta Bhavan,
11-A, Vishnu Digambar Marg,
New Delhi-110 002.

For Rs. 100 per cataract operation, I would like to sponsor:
- 1 operation
- 2 operations
- 4 operations
- 6 operations
- 12 operations

Payable
- yearly
- half yearly
- quarterly
- bi-monthly
- monthly

I am enclosing herein a crossed cheque/demand draft in favour of "Lok Kalyan Samiti" for Rs. ______

Please send me details with photograph/s of the person/s I am sponsoring.

Name : ______ Age : ______

Address : ______

Tel : ______ Profession : ______

Date of Birth : Day ______ Month ______ Year ______

Marital Status :

If married, date of marriage : Day ______ Month ______ Year ______

Income tax exemption under Section 80G of the Income Tax Act.

LINTAS(D)LKS 4264